# సమస్యాత్మక గ్రామాలపై నిఘా

**450కి పైగా బైండోవర్ కేసులు**

**సోషల్ మీడియాలో ఇబ్బందికర పోస్టింగ్‌లు వద్దు**

కూసుమంచి, అక్టోబర్ 20: కూసుమంచి సర్కిల్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలపై నిఘా పెట్టామని సీఐ కంది జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా శుక్రవారం ఆయన 'నమస్తే'తో మాట్లాడారు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి 29 గ్రామాల్లోని 59 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవని గుర్తించి తహసీల్దార్లకు సమాచారం ఇచ్చామన్నారు. ఎలాంటి సభలు, సమావేశాలు, వాహనాలు, మైకుల ఎన్నికల నిబంధనలకు లోబడి సువిధ యాప్ ద్వారా అనుమతులు పొందాలని కోరారు.

**450కి పైగా బైండోవర్ కేసులు**

మూడు మండలాల్లో ఇప్పటి వరకు 450కి పైగా బైండోవర్ కేసులు పెట్టామని సీఐ తెలిపారు. కూసుమంచి 120, తిరుమలాయపాలెం 186, నేలకొండపల్లి 144 మందిని తహసీల్దార్ ఎదుట హాజరుపరిచామన్నారు. కూసుమంచి మండలం నాయకన్‌గూడెం, నేలకొండపల్లి మండలం పైనంపల్లి, తిరుమలాయపాలెం మండలం సుబ్లేడుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. నేలకొండపల్లి మండలం అప్పలనర్సింహాపురంలో అంతరాష్ట్ర చెక్ పోస్టు ఏర్పాటు చేశామని తెలిపారు. మూడు మండలాల్లోని 190 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశామని, కూసుమంచిలో 6, తిరుమలాయపాలెంలో 9, నేలకొండపల్లిలో ఒకరు



కూసుమంచి సీఐ కంది జితేందర్‌రెడ్డి

రౌడీషీటర్లను బైండోవర్ చేశామన్నారు. కూసుమంచిలో 9 మంది, నేలకొండపల్లిలో 33 మంది, తిరుమలాయపాలెంలో 26 మంది అనుమానితులను గుర్తించి వారిని బైండోవర్ చేశామన్నారు. సర్కిల్ పరిధిలో నాలుగు లైసెన్స్‌డ్ తుపాకులు ఉన్నాయని, వాటిల్లో రెండు డిపాజిట్ కాగా మిగిలిన రెండు ఎస్‌బీఐలో రక్షణ నిమిత్తం ఉన్నట్లు తెలిపారు.

**అడ్మిన్‌లదే బాధ్యత**

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎక్కడా ఇతరులను దూషించే విధంగా, కించపరిచే విధంగా సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టింగ్‌లు పెట్టవద్దని, ఎవరైనా అలాంటివి పోస్ట్ చేస్తే గ్రూప్ అడ్మిన్‌లపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రార్థనా మందిరాలు, మసీదులు వంటివాటిల్లో ప్రచారాలు చేయొద్దని, నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సీపీ ఆదేశాల మేరకు సమస్యాత్మక గ్రామాల్లో అక్కడికే వెళ్లి అన్ని పార్టీలతో కలిసి సమావేశం ఏర్పాటు చేస్తామని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు.

# కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

**ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి**



రామేశ్వరమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

తిరుమలాయపాలెం, అక్టోబర్ 20: ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, విధానానికి కొలమానమని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని బీరోలులో ఎంపీటీసీ ఏనుగుల మాలతి అత్తయ్య రామేశ్వరమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న కొప్పుల చెన్నకృష్ణారెడ్డి, గుండా రఘురామ్‌రెడ్డి, ఉత్తరారెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ బోడ మంగీలాల్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బాషబోయిన వీరన్న, దేవరం దేవేందర్‌రెడ్డి, వంచర్ల సత్యనారాయణరెడ్డి, వీరబోయిన శ్రీనివాస్, కొప్పుల శ్రీనివాసరెడ్డి, వాంకుడోత్ శంకర్, ఎన్నికల ఇన్‌చార్జులు కందాళ సురేందర్‌రెడ్డి, స్టాలిన్‌రెడ్డి పాల్గొన్నారు.

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

ఖమ్మం రూరల్, అక్టోబర్ 20: మండల కేంద్రంలోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల దగ్గర ఆటా–పాటా నిర్వహించారు. తొలుత కళాశాల చైర్మన్ కాట్రేపల్లి నవీన్‌బాబు బతకమ్మల వద్ద ప్రత్యేక పూజలు చేసి వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, వివిధ విభాగాల అధిపతులు నర్సింహారావు, డీ రమేశ్, జీ కుమారస్వామి, విజయలక్ష్మి, హరికృష్ణ పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం, అక్టోబర్ 20: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మహిళలు బతుకమ్మ ఆడిపాడారు. ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది బతుకమ్మలను పేర్చి బతుకత్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఆడిపాడారు. బతుకమ్మ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీవో రాజేశ్వరీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



ఖమ్మం రూరల్ : బతుకమ్మ ఆడుతున్న ప్రియదర్శిని కళాశాల విద్యార్థినులు



తిరుమలాయపాలెం: బతుకమ్మ ఆడుతున్న ఐసీడీఎస్ సిబ్బంది

# అన్నివర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండల కార్యదర్శి ఆసిఫ్‌పాషా

కూసుమంచి రూరల్, అక్టోబర్ 20: బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, కార్యదర్శి ఆసిఫ్‌పాషా అన్నారు. మండలంలోని ధర్మతండా, కొత్తూరు, ఎర్రగడ్డతండా, నర్సింహులగూడెం, చౌటపల్లి, సంధ్యాతండా, లాల్‌సింగ్‌తండా, బోడియాతండా, గైగోళ్లపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం కార్యకర్తల సమావేశంలో నిర్వహించి, మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించారు. అనంతరం ఇంటింట ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. భక్తరామదాసు ప్రాజెక్టు నిర్మాణం వల్ల నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలకు సాగునీటి వసతి పెరిగిన విషయాన్ని వారు గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఆర్.బాలకృష్ణారెడ్డి, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్, నాయకులు మల్లీదు వెంకటేశ్వర్లు, బానోత్ రామ్‌కుమార్, సర్పంచ్‌లు ముల్కూరి శ్యామ్‌సుందర్‌రెడ్డి, జక్కుల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ గెలుపుతోనే సంక్షేమం



మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు బ్రహ్మయ్య

కూసుమంచి (నేలకొండపల్లి), అక్టోబర్ 20: బీఆర్‌ఎస్ గెలుపుతోనే సంక్షేమ పథకాలు అందుతాయని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య అన్నారు. నేలకొండపల్లి మండలం బోదులబండలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, వాటిని ఇతర రాష్ట్రాలు పాటిస్తున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రతిఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ అధ్యక్షుడు మరికంటి కన్నయ్య, సర్పంచ్ అనిత, సైదిరెడ్డి, సత్యం, అనంత దాస్, సొసైటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బెల్ట్‌షాపులపై దాడి..

తిరుమలాయపాలెం, అక్టోబర్ 20: మండలంలోని పిండిప్రోలు పంచాయతీ శివారు పాపాయిగూడెంలో శుక్రవారం పోలీసులు బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించారు. ఎస్‌ఐ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది కిరాణం దుకాణంలో ఏడు మద్యం క్వార్టర్లు, రెండు బీర్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు బ్రహ్మంపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్‌ఐ.శ్రీనివాసరావు హెచ్చరించారు.

### ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఖమ్మం బ్రాంచ్-1 వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **యరబోలు శ్రీనివాసరావు, వయస్సు : 48** సం||లు, S/o. **యరబోలు సత్యనారాయణ, వృత్తి** : వ్యవసాయం, **నివాసం** : ఇ.నెం. 4-2-151/162/2ఎ, టీచర్స్ కాలనీ, గాంధీచౌక్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, ఖమ్మం రూరల్ రెవిన్యూ మండల పరిధిలోని, ఖమ్మం నగరపాలక సంస్థ నందు విలీనమైనటువంటి పెద్దతండ గ్రామ పంచాయితీ పరిధిలోని, ఏదులాపురం రెవిన్యూ గ్రామ సర్వేనెం. 179 మిం.లే., మాలోని 1వ వారు అయిన భూక్యా సీతానాయక్ గారికి చెందిన విస్తీర్ణం : 129-00 చ||గ|| మరియు మాలోని 2వ వారు అయిన భూక్యా సత్యనాయక్ మరియు మాలోని 3వ వారు అయిన భూక్యా సురేష్ నాక్ గారికి చెందిన విస్తీర్ణం : 141-00 చ||గ|| కలిపి మొత్తం ఏకఖండముగా గల విస్తీర్ణం : 270-00 చ||గ|| లేక తత్సమానం 225.74 చ||మీ|| **డాక్యుమెంట్ నెం. : 5796/2019**గా గల అట్టి ఈ విక్రయాస్తికి హద్దులు : **తూర్పు** : 03 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర** : భూక్యా సీతానాయక్ గారి మిగతా ఖాళీ స్థలము, **ఉత్తరం** : 15 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం** : చావా అనీల్ కుమార్ గారి ఖాళీ స్థలము.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9848022542

### ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బూతుకూరు రామకృష్ణారెడ్డి, వయస్సు : 38** సం||లు, S/o. **రామిరెడ్డి, వృత్తి** : ఉద్యోగము, **నివాసం** : ఇ.నెం. 2-42, తొండలగోపవరం, మధిర మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు, మధిర సబ్ రిజిస్ట్రార్ వారి పరిధిలోని ఖమ్మం జిల్లా పరిషత్ మధిర మండల పరిషత్ దిడుగుపాడు గ్రామ పంచాయితీ దిడుగుపాడు గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెం. 64, 65 మింజుమలె ప్లాటు నెం. 12, విస్తీర్ణం :187 చ||గ||లు (157.08 చ||మీ||), **డాక్యుమెంట్ నెం. : 1228/2016**గా గల అట్టి స్థిరాస్థి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : ప్లాటు నెం.4, **దక్షిణం** : ప్లాటు నెం.11, **పడమర** : 20 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం.13.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9848022542

**కెనరా బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate
ఖమ్మం శాఖ (0775), 1-7-70, మధు కాంప్లెక్స్, ఖమ్మం, తెలంగాణ-507 003

### స్వాధీనతా ప్రకటన [సెక్షన్ 13(4)]
(స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **కెనరా బ్యాంక్** అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) (ఇక మీదట చట్టంగా రిఫర్ చేయబడును) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 48,62,511.08 (నలభై ఎనిమిది లక్షల అరవై రెండు వేల ఐదు వందల పదకొండు రూపాయల ఎనిమిది పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించాల్సిందిగా **రుణగ్రహీత: మెస్సర్స్ సాయి శ్రీ గ్రానైట్స్**, ప్రాతినిధ్యం వహించు దాని Auth Sign **శ్రీ చంద్రయ్య తూము,** సర్వే నం. 161/A1, ఆరెంపుల గ్రామం, ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం జిల్లా, తెలంగాణ–507002 వారిని కోరుతూ 27-07-2023 తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 & 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించు కుంటూ దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **19 అక్టోబర్ 2023**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏదేని లావాదేవీలు **రూ. 48,62,511.08** మరియు దానిపై వడ్డీతోసహా సదరు మొత్తం కొరకు **కెనరా బ్యాంక్** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తుల వివరణ**

**ఆస్తి 1:** ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం, ఆరెంపుల గ్రామ పంచాయతీ పరిధి, ఆరెంపుల గ్రామంలో సర్వే నం. 161/A1 వద్ద గల ఎ. 0.32 గుంటల విస్తీర్ణం గల స్థలంలో నిర్మించిన **మెస్సర్స్ సాయి శ్రీ గ్రానైట్స్**గా పిలువబడే GI షీట్స్ రూఫ్డ్ గ్రానైట్ ఫ్యాక్టరీ కటింగ్ & పాలీషింగ్ షెడ్స్ మొత్తం. తూర్పు: అమ్మకందారు వ్యవసాయ భూమి, పడమర: అమ్మకందారు వ్యవసాయ భూమి, ఉత్తరం: 100 అడుగుల వెడల్పు ఖమ్మం నుండి వరంగల్ పిడబ్ల్యుడి రోడ్డు, దక్షిణం: బంచారా (డొంక).

**ఆస్తి 2:** ఖమ్మం, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, రాపర్తి నగర్ వద్ద గల ఇంటి నం. 10-6-183/15/5 కలిగిన బుర్హాన్‌పురం,సర్వే నం. 289లో ప్లాట్ నంబరు 25 పార్ట్ & 24 పార్ట్‌లో 226.00 చదరపు గజాల విస్తీర్ణం స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు నివాస భవనం మొత్తం. తూర్పు: 20 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం. 24 పార్ట్, ఉత్తరం: ప్లాట్ నంబర్లు 24 పార్ట్ & 25 పార్ట్, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు.

**తేది: 19-10-2023** | **సం/– అధీకృత అధికారి,**
**ప్రదేశం: ఖమ్మం** | **కెనరా బ్యాంక్.**


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**PLOT FOR SALE**

★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లో. ఫోన్: 9154102338.
KMM-NT-320527

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**WANTED**

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేల. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.